క్లుప్తంగా

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న దాతలు

నేరేడుచర్ల: మండలంలోని మేడారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆరోగ్య శిబిరాల ఇన్‌చార్జ్ కందిబండ శ్రీనివాస్‌రావు సహకారంతో బుధవారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనర్సింహరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఈగా శ్రీనివాస్‌రావు, నకిరేకంటి వంశీ, నటరాజ్, అశోక్, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరశురాం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, నవ్య, కవిత, శ్రీనివాస్, గురువయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



మాట్లాడుతున్న దొడ్డా వెంకటయ్య

కోదాడరూరల్: యాసంగి వరికోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య కోరారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని తమ్మరలో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్నారు. అర్హత కలిగి రూ.2లక్షల రుణమాఫీ కాని రైతులకు వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లు ప్రసాద్, బత్తినేని హనుమంతరావు, అన్నెం పాపిరెడ్డి, రాజేశ్వరరావు, శేషయ్య, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శ్రీను ఉన్నారు.

భగత్‌సింగ్ వర్ధంతి సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల: నేరేడుచర్లలో ఈనెల 23న జరిగే భగత్‌సింగ్ 90వ వర్ధంతి సందర్భంగా రూపొందించిన సభ వాల్‌పోస్టర్‌ను బుధవారం పీవైఎల్ నేత వాసా కరుణాకర్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య బుధవారం స్థానికంగా విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగయ్య, సయ్యద్ హుస్సేన్, అంబటి భిక్షం, అరుణ్, నాగుల్, రజాక్, కమలమ్మ, రంగయ్య, వెంకటేశ్వర్లు, ఫర్వీన్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మునగాల: మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.31,500ల విరాళాలు సేకరించి బాధితుడి కుటుంబానికి అందజేశారు. మృతుడి కుమార్తె రమ్యతో పాటు పాఠశాలలో చదివే తోటి విద్యార్థులు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతంగి వెంకటేశ్వర్లు, మచ్చ శంకర్, జిల్లేపల్లి సుమన్, శ్రీనివాస్, సొంపంగు గోపి, ఆలేటి మహేష్, కోట సైదాబాబు, జిల్లేపల్లి ముత్తయ్య, జిల్లేపల్లి గోపి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా శ్రీపాల్‌రెడ్డి

మునగాల: మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన యువరైతు నర్రా శ్రీపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల శాఖ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల బోస్ పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యే మురుగు

పాలకవీడు: పాలకవీడు మండల కేంద్రంలో పారిశుద్ధ్యం లోపించింది. మురుగు కాల్వల్లో పూడిక తొలగించకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. వీధుల్లో డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు తొలగించేందుకు సీసీరోడ్డు ధ్వంసం చేసి ఐదు నెలలు కావస్తుంది. అయినా సమస్య పరిష్కారం కాలేదు. రాత్రి సమయంలో రోడ్డు తవ్విన ప్రదేశం కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



కల్మేట్‌తండాలో డ్రెయినేజీలో నిలిచిన మురుగు



పాలకవీడు ఎస్సీ కాలనీలో తవ్వి వదిలేసిన సీసీరోడ్డు

సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ



హుజూర్‌నగర్: మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ అమలు సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతిరాల నాగయ్య అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేసి బిల్లు ఆమోదం తెలపడంతో బుధవారం హుజూర్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అడ్డరోడ్డులో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, మంద వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మీసాల శరత్ బాబు, రేడపంగు వెంకటేశ్వర్లు, మంద నాగరాజు, రవీంద్ర, సురేష్, క్రాంతి, విశాఖ, బాబు, తిరపతి, రాజేష్, అశోక్, గోపి, జీవన్, శ్రీను, వెంకటేశ్వర్లు, వంశీ, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే వర్గీకరణ బిల్లుకు ఆమోదం

కోదాడరూరల్: మంద కృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించిందని ఏపూరి రాజు మాదిగ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చారు. ఎస్సీ వర్గీకరణకు తోడ్పాటును అందించిన ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి, సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజానర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు, యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, కర్ల విజయరావు, స్నేహలత చౌదరి, గుండెపంగు రమేష్, కర్ల కాంతారావు, కృష్ణ, చిన్న వెంకట్రావ్, వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతాబాబు ఆధ్వర్యంలో...

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింత బాబు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంధం యాదగిరి, బాణాల అబ్రహం, నాగేశ్వరరావు, స్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు, కార్యక్రమంలో కర్ల సుందర్‌బాబు, మేదర లలిత, కర్ల కాంతారావు, గంధం రంగయ్య, ఆదినారాయణ, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

మునగాల: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల బుధవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ, లంజేపల్లి శ్రీను మాదిగల ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పాతకొట్ల నాగరాజు మాదిగ, కొత్తపల్లి అంజయ్య మాదిగ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల నాయకులు గద్దల అశోక్, ములుగూరి వెంకటేశ్వర్లు, మేరుగు వెంకటేశ్వర్లు, పుల్లూరి వెంకటేశ్వర్లు, పాతకొట్ల విక్రమ్, చిర్రా వివేక్ పాల్గొన్నారు.



కోదాడరూరల్: మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్లు స్వరాజ్యానికి నివాళి



కోదాడ: మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మునగాల: నర్సింహులగూడెంలో నివాళులర్పిస్తున్న మహిళా సంఘం నాయకులు

కోదాడ: తెలంగాణ విముక్తి కోసం మల్లు స్వరాజ్యం చేసిన పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు సీపీఎం నాయకులు తెలిపారు. బుధవారం కోదాడలోని సీపీఎం కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, దాసరి శ్రీనివాస్, మరియన్న, నాగరాజు, ఏడుకొండలు, ఏసోబు, శరబంధారెడ్డి, వెంకన్న, వీరభద్రం పాల్గొన్నారు.

మునగాల: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయసాధనకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి కోరారు. మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా బుధవారం మునగాల మండలంలోని నర్సింహులగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సాయమ్మ, రేణుక, నాగమ్మ, మణెమ్మ, సునీత పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో, సీపీఎం మునగాల గ్రామశాఖ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ఉపేందర్, నాగరాజు, ఈదయ్య, పిచ్చయ్య, సైదులు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి, మునగాల గ్రామశాఖ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని అమరవరం గ్రామంలో బుధవారం సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

మఠంపల్లి: మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా బుధవారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండు నాయక్, మండల కార్యదర్శి బాలునాయక్, సీనియర్ నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు: మండల పరిధిలోని బేతవోలులో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగాటి రాములు, నారగాని వెంకటేశ్వర్లు, పిల్లి వీరమల్లయ్య, తురక నాగయ్య, కిరణ్, లింగయ్య, సైదులు పాల్గొన్నారు.

తండాలు, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలి



మఠంపల్లిలో డీటీకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మఠంపల్లి: మండలంలోని గిరిజన తండాలు, గ్రామాలకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరుతూ మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం డీటీకి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రోడ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అర్హులకు వర్తింపజేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, పాడిశెట్టి రాము, వెంకటరెడ్డి జీవన్, శ్రీను పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



దిర్సించర్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ సుందర్‌రెడ్డి

నేరేడుచర్ల: నేరేడుచర్ల మండలం దిర్సించర్ల గ్రామ పంచాయతీ పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక కావడంతో బుధవారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొణతం చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గ్రామానికి 360 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి బీసీలకు రూ.5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మోదాల వెంకటసైదులు, మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, బెల్లంకొండ నర్సింహారావు, తాళ్ల సురేష్‌రెడ్డి, పడిగపాటి సైదిరెడ్డి, శ్రీను, నర్సింహ, జయమ్మ, పెద్ద లచ్చయ్య, సైదులు, ఎంపీఓ నాయక్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులున్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

మునగాల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందించాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మునగాల మండలంలోని తాడువాయితండాలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుపట్టిక పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. భోజన నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలు పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నెమ్మాది ఉపేందర్, ఉపాధ్యాయురాలు అమరగాని సరిత పాల్గొన్నారు.



విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎంఈఓ

వాటర్‌ఫిల్టర్ బహూకరణ

మునగాల: మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి బుధవారం సూర్యాపేట పట్టణానికి చెందిన బోలగాని మల్లయ్య /జ్ఞాపకార్థ కుమారుడు భిక్షపతి - ఉమ దంపతులు(కమల హాస్పిటల్) త్రిశక్తి వనితా గ్రూపు సహకారంతో వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో త్రిశక్తి గ్రూపు అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి - కృష్ణ దంపతులు, గుడుగుంట్ల విద్యాసాగర్ దంపతులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరె.రామకృష్ణారెడ్డి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగూరి సంతోష్ -తేజ దంపతుల కుమారుడు గుహాన్ష్ చౌదరి పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు.



వాటర్‌ఫిల్టర్ అందజేస్తున్న దాతలు

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ చింతా కవిత

కోదాడరూరల్: ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి ఆరోపించారు. వచ్చే నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల నేపథ్యంలో గురువారం సూర్యాపేటలో జరగనున్న సన్నాహక సమావేశంపై బుధవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. సంవత్సరంలోపే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేక ప్రారంభమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లువేసేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యుడు జమ్మలమూడి నారాయణరావు, మండల ప్రధాన కార్యదర్శి నారాయణరావు, దొంగల లక్ష్మీనారాయణ, జిల్లా బోస్‌బాబు, అన్నెం అంజిరెడ్డి, రఫీ, కోటిరెడ్డి, గోపినాథ్, ప్రభాకర్, కిరణ్‌చౌదరి, లక్ష్మి ఉన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

సూర్యాపేటటౌన్ : విద్యారంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విస్మరించిందని, బడ్జెట్ కేటాయింపుల్లో మొక్కుబడిగా నిధులు కేటాయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగంపై, విద్యార్థులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య తారతమ్య భేదాలు లేకుండా అందరికీ అందినప్పుడే దేశం ప్రగతి బాటలో నిలుస్తుందన్నారు. కానీ పాలకులకు విద్యారంగాన్ని బలోపేతం చేయాలనే చిత్తశుద్ధి లోపించిందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామన్నారు.

సంక్షిప్త సమాచారం

➡ నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలుకూరు: మండల పరిధిలోని బేతవోలులో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

➡ సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మఠంపల్లి: మండలంలోని బక్కమంతులగూడెంలో రూ.10లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సోమిరెడ్డి గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతారెడ్డి నాగిరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, వెంకటరెడ్డి, అంజి, పూర్ణచందర్‌రావు, ప్రసాద్, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోతె: మోతె మండల పరిధిలోని కొత్తగూడెం, తుమ్మలపల్లి, రాఘవాపురం, రావిపహాడ్‌తోపాటు పలు గ్రామాల్లో చేపట్టిన సీసీరోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మోతె మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➡ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

కోదాడరూరల్: మండల పరిధిలోని కోదాడ - మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై గుడిబండ శివారు కాపుగల్లు క్రాస్‌రోడ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాపుగల్లు బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు దొంతగాని అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌అండ్‌బీ ఏఈకి వినతిపత్రం అందజేశారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. బోసుబాబు, గోపి, సతీష్, వీరబాబు, నాగరాజు, సాయి పాల్గొన్నారు.

➡ కీతవారిగూడేన్ని మండల కేంద్రం చేయాలి

గరిడేపల్లి: కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని కోరుతూ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం గరిడేపల్లి మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, మండల కేంద్ర కార్యాలయాలకు వెళ్లడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉందని, కీతవారిగూడెం గ్రామాన్ని చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాలతో మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సైదులు, సుబ్బయ్య, అంజయ్య, మట్టయ్య, సోమయ్య, సురేష్ తదితరులున్నారు.

➡ టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

మునగాల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

➡ నర్సింహులగూడెం జెడ్పీ పాఠశాలలో...

మునగాల: మండలంలోని నర్సింహులగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు జి.అనురాధ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

➡ బీసీ బిల్లు ఆమోదం పట్ల హర్షం

కోదాడరూరల్: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంఘ రాష్ట్ర నాయకుడు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని త్రివేణి కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులస్తులకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించడంతో రాజ్యాధికారానికి చేరువకావడానికి తొలి అడుగు పడిందని పేర్కొన్నారు.

దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం సరైంది కాదు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందపురంలో గల శ్రీ హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం సరైంది కాదని ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుల్లెద్దు జైలు అన్నారు. ఆలయ నిర్మాణంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయగా బుధవారం మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురాతన ఆలయ పునర్నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్ర చేస్తున్నారన్నారు. పాత ఆలయ ప్రాంగణంలోనే ఆలయాన్ని నిర్మిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బెంజిమెన్, వినోద్, రంజిత్, క్రాంతి, రాములు, కోటమ్మ, ముత్తమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని మేళ్లచెరువు చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన వారికి బుధవారం ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ప్రారంభం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కల్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నవకలశ స్నపనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోపణ, ధ్వజాధివాసం, మంగళశాసనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం



జగదీష్‌రెడ్డి, బడుగుల లింగయ్యకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల: మండలంలోని మేడారం గ్రామంలో ఏప్రిల్ 3న జరిగే శ్రీసీతారామచంద్రస్వామి, ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరుకావాలని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ సమన్వయ కర్త నర్సింహారెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు.

అక్రమ రవాణాను అరికడదాం



మాట్లాడుతున్న ఎస్ఐ నరేష్

గరిడేపల్లి: మానవ అక్రమ రవాణాను అరికడదామని ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సంఘమిత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్లు గమనిస్తే డయల్ 100, చైల్డ్‌లైన్ 1098, ఉమెన్స్ హెల్ప్‌లైన్ 181 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుజాత పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

మోతె: మండలంలోని విభళాపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయురాలు ఉషశ్రీ పాల్గొన్నారు.



స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు